# నేటి ప్రపంచ బాలికలకు దారి దీపం - మలాలా యూసఫ్‌జాయ్

తన 17వ ఏటనే నోబెల్ శాంతి పురస్కారాన్ని పొందిన అతి చిన్న వయస్కురాలిగా మలాలా యూసఫ్‌జాయ్ రికార్డును నెలకొల్పడం మనకు తెలుసు. బాలికలకు విద్యా హక్కు, లింగ సమానత్వం, మహిళా సాధికారత లాంటి సామాజిక సవాళ్లను అతి చిన్న వయస్సులోనే చేపట్టి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షించిన మలాలా యూసఫ్‌జాయ్ జన్మదినం 12 జూలై సందర్భంగా ఐరాస నేతృత్వంలో ప్రతి ఏట "మలాలా దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. అసమాన ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన చిన్నారి ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన అతి కొద్ది మందిలో ఒకరుగా పేరుగాంచింది.

**ఒక బిడ్డ, ఒక టీచర్, ఒక పుస్తకం, ఒక కలం ప్రపంచాన్ని మార్చగలవు:**

"ఒక బిడ్డ, ఒక టీచర్, ఒక పుస్తకం, ఒక కలం ప్రపంచాన్ని మార్చగలవు" అని నమ్మే మలాలా యూసఫ్‌జాయ్ పాకిస్థాన్‌లోకి ఒక చిన్న పట్టణం "మింగోరా"లో 12 జూలై 1997న జన్మించింది.

2007లో ఆ చిన్న పట్టణం తాలిబన్ తీవ్రవాదులు అధీనంలోకి తీసుకొని బాలికలు పాఠశాలకు వెళ్లవద్దని, సంగీతం/టివీలు చూడవద్దని మూర్ఖంగా నిషేధం విధించారు. చదువు మీద అమిత ఆసక్తి కలిగిన మలాలా ధైర్యంగా తాలిబన్ల నిర్ణయాన్ని ఎదిరించి 2009లో బిబిసి ఉర్దూ మీడియాకు ఈ విషయం గూర్చి కాయడంతో ప్రతీకారంగా 2012లో ఆమెను తాలిబాన్ ముష్కరులా కాల్చడంతో తీవ్రంగా గాయపడి, ఆ దాడి నుంచి బయట పడి ఇంగ్లాండ్‌లో చికిత్స తీసుకొని, అక్కడే తన కుటుంబం స్థిరపడడం జరిగింది.

**ఐక్యరాజ్యసమితిలో మలాలా యూసఫ్‌జాయ్ ప్రసంగం:**

12 జూలై 2013న తన 16వ పుట్టిన రోజున మలాలా యూసఫ్‌జాయ్ ఐక్యరాజ్యసమితిలో ఒక శక్తివంతమైన ప్రసంగం చేసి ప్రపంచాన్ని నివ్వెర పరిచింది.

అదే రోజున ఐరాస చొరవ తీసుకొని మలాలా యూసఫ్‌జాయ్ పుట్టిన రోజు 12 జూలైన ప్రతి ఏట మలాలా దినోత్సవం పాటించాలని ప్రపంచ దేశాలను కోరడం జరిగింది. "ఐ యామ్ మలాలా" అనే పేరుతో తన ఆత్మకథను పుస్తకరూపంలోకి తెచ్చి ప్రపంచ మానవాళికా ప్రేరణగా నిలిచింది. ప్రాణాంతక దాడికి భయపడకుండా బాలికల విద్య హక్కు కోసం గళం విప్పి నిప్పులు చెరిగిన మలాలా కోట్ల మంది చిన్నారులకు ఆరాధ్య దైవంగా, స్ఫూర్తినిచ్చే అసాధారణ చిన్నారిగా నిలిచింది. అమ్మాయిలు చదువుకొని, ఎదిగి, సమాజంలో నాయకురాళ్లుగా నిలవాలని మలాలా జీవితం మార్గనిర్దేశనం చేస్తున్నది.

సవాళ్లను, పేదరికాన్ని ఎదిరిస్తూ బాలికలు చదువుకోవాలని మలాలా ధైర్యంగా పిలుపును ఇస్తున్నది. బాలికలు, మహిళలను రెండవ శ్రేణి వ్యక్తులుగా చూడడం తగదని పురుషాధిక్య సమాజాన్ని మేల్కొలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న మలాలా మనందరికీ ఆదర్శప్రాయురాలిగా నిలుస్తున్నది.

పుస్తకం, కలం మాత్రమే శక్తివంతమైన ఆయుధాలని పిలుపును ఇవ్వడం, కత్తి, కలంతో పాటు స్త్రీ శక్తి కూడా అత్యంత బలవంతమైనవే అని గళం విప్పిన మలాలా ప్రభావం నేడు ప్రపంచ బాలికలకు దారి దీపంగా మారింది. మలాలా జీవిత కథ స్ఫూర్తిదాయకం. బాలికల, యువతులకు సాధికారత కల్పించాలనే మలాలా సందేశం నిజం కావాలని, లింగ సమానత్వం సాధించడానికి మనందరం కృషి చేయాలి.

–డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఏఐ/ఎంఎల్ ఆధారిత తనిఖీ వ్యవస్థ ద్వారా రైలు భద్రతను మెరుగుపరిచేందుకు అవగాహనా ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 11:సేవా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, రైళ్ల నిర్వహణను యాంత్రీకరించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అవలంబించే దిశగా వేసిన ముఖ్యమైన అడుగులో భాగంగా డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (డీఎఫ్‌సీసీఐఎల్)తో భారతీయ రైల్వే అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా రైళ్ల పనితీరును పర్యవేక్షించడానికి మెషిన్ విజన్ బేస్డ్ ఇన్స్పెక్షన్ సిస్టమ్ (ఎంవీఐఎస్)ను ఏర్పాటు చేస్తారు.

ఆధునిక, ఏఐ/ఎంఎల్ ఆధారిత సాంకేతిక పరిష్కారమే ఎంవీఐఎస్. ఇది కదులుతున్న రైళ్ల గేర్ వ్యవస్థను అధిక రిజల్యూషన్ చిత్రాలుగా సంగ్రహిస్తుంది. వేలాడుతున్న, వదులుగా ఉన్న లేదా ఊడిపోయిన భాగాలను ఈ కొత్త వ్యవస్థ వెంటనే గుర్తిస్తుంది. అనంతరం ప్రతిస్పందన, నివారణ చర్యలను సులభతరం చేయడానికి తక్షణమే హెచ్చరికను జారీ చేస్తుంది.

రైల్వే బోర్డు (ప్రాజెక్ట్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, డీఎఫ్‌సీసీఐఎల్ (మెకానికల్) జీజీఎం శ్రీ జవహర్ లాల్ మధ్య న్యూఢిల్లీలోని రైల్వే భవన్లో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. సభ్యుడు (ట్రాక్షన్ అండ్ రోలింగ్ స్టాక్) శ్రీ బీఎం అగర్వాల్, డీఎఫ్‌సీసీఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ కుమార్, రైల్వే బోర్డు, డీఎఫ్‌సీసీఐఎల్ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ అవగాహనా ఒప్పందం ద్వారా నాలుగు ఎంవీఐఎస్ యూనిట్ల సమీకరణ, సరఫరా, ఏర్పాటు, పరీక్ష, కార్యకలాపాల ప్రారంభానికి డీఎఫ్‌సీసీఐఎల్ బాధ్యత వహిస్తుంది. భారతీయ రైల్వేల్లో ఇదే మొదటి విప్లవాత్మక వ్యవస్థ. ఈ సాంకేతికత రైళ్ల కార్యాకలాపాల భద్రతను పెంపొందించి, మానవ తనిఖీ ప్రయత్నాలను తగ్గించడానికి, ప్రమాదాలు/సేవల్లో అంతరాయాలను నివారించడానికి సహాయపడుతుందని అంచనా వేస్తున్నారు.

రైల్వేల్లో ఆధునికమైన, వివేకవంతమైన వ్యవస్థలను ప్రవేశపెట్టాలన్న ఐఆర్ విస్తృత లక్ష్యానికి అనుగుణంగా ఈ ఒప్పందం ఉంది. ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా రైల్వే భద్రతలో డిజిటల్ పరివర్తనకు, భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా రైలు మౌలిక సదుపాయాలను నిర్మించడంలో కొత్త అవకాశాలకు మార్గం ఏర్పడుతుంది.

# యజమానిని చంపి.. నగలు దోపిడీ

అమరావతి, జులై 11:ఇంటి యజమానిని హతమార్చి ఇంట్లో ఉన్న బంగారం, నగలతో పనిమనిషి పరారైన ఘటన విజయవాడలో చోటుచేసుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో బొద్దులూరి వెంకట రామారావు తన తల్లి సరస్వతితో కలిసి నివాసం ఉంటున్నాడు. తల్లిని చూసుకునేందుకు 3రోజుల క్రితం అనూష అనే పని మనిషిని పెట్టుకున్నారు. ఆమె కూడా వారితో పాటు ఉంటోంది.

ఈ క్రమంలో గత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రామారావు గదిలో లైట్లు వెలగడంతో తల్లి సరస్వతి వచ్చి చూడగా మంచం పై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. మంచం మీద, రామారావుపై కారం చల్లి ఉంది. పని మనిషి అనూష కనిపించలేదు. బీరువా పగులగొట్టి ఉంది. పక్క ఫ్లాట్ వాళ్లను పిలిచి వారి సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పని మనిషి అనూషను తెల్లవారుజామున 6 గంటల సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితురాలు తన భర్త సాయంతో రామారావు ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి చంపినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

# ప్రేమ పెళ్లి చేసుకుంటే.. కాడెద్దుగా మార్చి పొలం దున్నించిన గ్రామ పెద్దలు



భువనేశ్వర్ జులై 11: ఒడిశాలో ఒక అమానుషమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు ఒక యువ జంటను కొందరు దుండగులు ఎద్దుల్లాగా కాడికి కట్టి పొలం దున్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, రాయగఢ జిల్లా కంజమాజిర గ్రామంలో ఈ యువతి, యువకుడు స్థానిక సాంఘిక కట్టుబాట్లను అతిక్రమించి వివాహం చేసుకున్నారు. అందుకు శిక్షగా వారితో పొలం దున్నించారు. వారిని కాడికి కట్టి, ఎద్దుల్లాగా పొలం దున్నుతూ ఉండగా కొందరు వ్యక్తులు వారిని కొడుతుండడం, ముల్లు కర్రతో పొడవడం వీడియోలో కనిపించింది.

ఈ సంఘటనపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇలాంటి చర్యలు అమానవీయమని, చట్ట ప్రకారం నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఒడిశాలో మరోసారి కుల వివక్ష మరియు సాంఘిక కట్టుబాట్ల పేరుతో జరుగుతున్న దారుణాలను గుర్తు చేసింది. ప్రేమించిన వారిని పెళ్లి చేసుకున్నందుకు ఇలాంటి శిక్షలు విధించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రంగరాయ మెడికల్ కళాశాలలో లైంగిక వేధింపులు..

అమరావతి, జులై 11:కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులపై కొందరు సిబ్బంది లైంగిక వేధింపులకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సులు చదువుతున్న విద్యార్థినులపై ల్యాబ్ సహాయకుడు, మరో ఉద్యోగి లైంగికంగా వేధిస్తున్నారని బాధిత విద్యార్థినులు కొందరు ఫ్యాకల్టీ వద్ద చెప్పుకుని విలపించారు. ఇదే విషయమై ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు అందడంతో ఆయన తీవ్రంగా పరిగణించి అంతర్గత కమిటీ ద్వారా విచారణ చేయించారు. మైక్రో బయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో కొందరు సిబ్బంది తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్టు 50 మంది విద్యార్థినులు కమిటీ ముందు చెప్పారు. ఈ కమిటీ నివేదిక సమర్పించాల్సి ఉంది.

విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న సిబ్బందిలో ఇద్దరు బెదిరించినట్టు కూడా తెలిసింది. తాను శాశ్వత ఉద్యోగినని, తనను ఎవరూ ఏమీ చేయలేరని ల్యాబ్ సహాయకుడు ఒకరు విద్యార్థినులను బెదిరించినట్టు కూడా సమాచారం. అంతే కాదు, కొందరు ల్యాబ్ అసిస్టెంట్లు విధులకు మద్యం తాగి వస్తున్నారని కూడా కమిటీకి తెలిపారు.

అయితే, తాము ఎవరిపట్లా అసభ్యంగా ప్రవర్తించలేదని విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బంది చెప్పినట్టు తెలిసింది. వేధింపుల వ్యవహారం నిజమేనని, విచారణ జరిపించామని, ఇందుకు సంబంధించిన నివేదిక రావాల్సి ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ చెప్పారు. ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం అంగన్‌వాడీ కేంద్రం నుంచి బయటకు వెళ్లిన లక్షిత్ దారి తప్పి అడవిలోకి వెళ్లిపోయాడని ఎస్పీ ముఖ్యమంత్రికి తెలియజేశారు. పోలీసులకు ఫిర్యాదు అందిన వెంటనే జాగిలాలు, డ్రోన్లతో గాలింపు చర్యలు చేపట్టామని, డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను నియమించి బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నించామని ఎస్పీ వివరించారు.

# అనారోగ్యంతో తల్లీకూతుళ్ళ ఆత్మహత్య..



మెదక్, జులై 11: పచ్చటి సంసారంపై అనారోగ్యాల దెబ్బ పడింది. బాధలను భరించలేని తల్లి కూతుర్లు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్గల్ మండలం గౌరారం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ విషాదకర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..

గౌరారం గ్రామానికి చెందిన వెల్దుర్తి మంజునాథ్ (35) భార్య కవిత (32) తో కలిసి జీవిస్తున్నారు. కవిత పుట్టుకతోనే వికలాంగురాలు కావడంతో ఇబ్బందులతో జీవిత ప్రయాణాన్ని సాగిస్తుంది. కాగా కవిత తల్లి భారతమ్మ (65) కూడా వారితో జీవిస్తుంది. మంజునాథ్ వివిధ రకాల పనులు చేస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తున్నాడు. మంజునాథ్ అత్త భారతమ్మ గత కొంతకాలం నుంచి నరాల వ్యాధితో బాధపడుతుంది. ఆమెకు చికిత్స జరుగుతుంది. ఈ క్రమంలో మంజునాథ్ గత నెలలో పచ్చకామెర్ల వ్యాధి బారిన పడి బాధపడుతున్నాడు. ఈనెల 7న చికిత్స కోసం మంజునాథ్ హైదరాబాద్ వెళ్ళాడు. ఈ క్రమంలో తల్లి భారతమ్మ, కూతురు కవితలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఒకవేళ మంజునాథ్ కు ఏమైనా జరిగితే తమ కుటుంబం ఏమవుతుందోనని బెంగపడ్డారు. ఈ వేదన భరించలేక శుక్రవారం ఉదయం తల్లి కూతుళ్లు ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని వీధిలో ఉన్న వారు ఆలస్యంగా గుర్తించి తలుపులు తెరిచేప్పటికీ వారిద్దరూ చనిపోయి ఉన్నారు. నోట్లో నుండి నురగ వస్తుంది. మంజునాథ్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన ఇంటికి వచ్చి చూసి కన్నీటి పర్యంతమయ్యాడు.

మంజునాథ్ ఫిర్యాదు మేరకు గౌరారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మంజునాథ్ కు 13 సంవత్సరాల కూతురు, 10సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనతో ఇద్దరు పిల్లలు తల్లిని కోల్పోయి ఏడుస్తున్న దృశ్యం గ్రామస్తులను కలిచివేసింది. శవాలను పోస్టుమార్టంకు పంపించినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# 18న తొలి దేశీయ డైవింగ్ సహాయక నౌక 'నిస్తార్' జల ప్రవేశం

న్యూఢిల్లీ, జులై 11:ఓ విశేష శ్రేణికి చెందిన తొలి డైవింగ్ సపోర్ట్ వెసల్ (డీఎస్‌వీ) 'నిస్తార్' ఈ నెల 18న విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డులో జల ప్రవేశం చేయనున్నది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. విశాఖపట్నంలోని హిందుస్తాన్ షిప్‌యార్డు నిర్మించిన ఈ నిస్తార్‌ను డిజైన్ తోపాటు పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతోనే తయారు చేశారు. అప్పగింత ఘట్టం పూర్తి అయ్యాక ఈ నౌక తూర్పు నౌకాదళ కమాండ్‌లో భాగమవుతుంది. సముద్ర జలాల్లో బాగా లోతైన ప్రాంతాల్లో అవసరమైన సహాయాన్ని చేయడంతో పాటు, జలాంతర్గామి రక్షణకు సంబంధించిన కార్యకలాపాల్లో ఈ డీఎస్‌వీ కొండంత అండగా ఉంటుంది.

రక్షణ రంగానికి సంబంధించిన ఉత్పత్తులలో 'ఆత్మనిర్భరత'పై దృష్టి పెట్టి, దేశ నిర్మాణంపై అమిత శ్రద్ధ తీసుకోవాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ నౌక ఒక నిదర్శనం. సంకల్పం, మునుపెన్నడూలేని, మనదైన ఆధునిక పరిజ్ఞానంతో ఈ నౌకను నిర్మించారు. దీని నిర్మాణంలో మొత్తం 120 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పాలుపంచుకున్నాయి. నౌక తయారీకి ఉపయోగించిన సామగ్రిలో దాదాపు 80 శాతం దేశీయంగా తయారు చేశారు. ఈ ప్రాజెక్టుతో సంక్లిష్ట దేశవాళీ నౌకల డిజైనింగ్, నిర్మాణం స్వదేశీ ప్రాతిపదికన సాగాలన్న భారతీయ నౌకాదళం దృష్టికోణాన్ని సాకారం చేసే దిశగా ఒక ముందడుగును వేసినట్లయింది.

ఇంతకు పూర్వం 'నిస్తార్' తరహా నౌక జలాంతర్గామి రక్షక నౌకగా మాత్రమే. దీనిని 1969లో అప్పటి యూఎస్ఎస్ఆర్ వద్ద నుంచి భారతీయ నౌకాదళం కొనుగోలు చేసింది. 1971లో జలప్రవేశం జరిగింది. ఈ నౌక తన రెండు దశాబ్దాల సేవా కాలంలో, భారతీయ నౌకాదళానికి సముద్ర జలాల అడుగున అవసరమైన కార్యకలాపాలను నిర్వహించడంతో పాటు జలాంతర్గాములను ఆపత్కర స్థితుల్లో నుంచి కాపాడేందుకు సంబంధించిన పనుల్లో గొప్ప తోడ్పాటును అందించింది. ఈ నౌక జలప్రవేశం పూర్తయితే, 'సురక్షిత యథార్థ శౌర్యం' అనే తన వారసత్వాన్ని కొనసాగిస్తుంది. 'సురక్షిత యథార్థ శౌర్యం' అనే మాటలకు.. అప్పగించిన పనిని ఖచ్చితత్వంతోనూ, ధైర్య సాహసాలతోనూ పూర్తి చేయడం.. అని అర్థం. ఈ ఆదర్శ వాక్యం ఈ నౌక ప్రధాన విధుల్ని ప్రతిఫలిస్తుంది.

దాదాపు 120 మీటర్ల పొడవు, 10,000 టన్నుల బరువుతో పాటు డీఎస్‌వీలో డైనమిక్ పొజిషనింగ్ సిస్టమ్‌ను అమర్చినందు వల్ల ఇది అత్యంత ఖచ్చితత్వంతో తనుండే స్థానాన్ని నిలబెట్టుకోగలిగే సామర్థ్యాన్ని పొందింది. ఈ నౌకలో విశాలమైన డైవింగ్ కాంప్లెక్స్ అందుబాటులో ఉంటుంది. దీనిలో ఎయిర్, శాచురేషన్ డైవింగ్ సిస్టమ్ కూడా ఉంది. వీటితో పాటు జలాల అడుగున రిమోట్‌తో పని చేయగల వెహికిల్స్ (ఆర్ఓవీస్), సైడ్ స్కాన్ సోనార్‌ను కూడా అమర్చారు. ఇవి నౌక కార్యకలాపాల పరిధిని పెంచాయి. బాగా లోతు జలాల్లో విధులు నిర్వర్తించే రక్షక వెహికిల్ (డీఆర్‌వీ)కి 'తల్లి నౌక'గా కూడా వ్యవహరించగలదీ నౌక. దీనిని విధుల్లో చేర్చుకోనుండడం ఆపద బారిన పడ్డ జలాంతర్గాములను రక్షించడంలో భారతీయ నౌకాదళ సన్నద్ధతను చెప్పుకోదగ్గ స్థాయిలో మెరుగుపరచనుంది.

ఈ నౌకలో ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ఎనిమిది పడకల ఆసుపత్రి.. వీటితో పాటు హైపర్ బేరిక్ వైద్యచికిత్స సదుపాయాలను కూడా జోడించారు. ఇవి ఈ నౌకకు అప్పగించిన విధుల నిర్వహణలో చాలా ముఖ్య పాత్రను పోషించనున్నాయి.

సముద్రంలో 60 రోజుల కన్నా ఎక్కువ సమయం వరకు కార్యరంగంలో నిలిచి ఉండగల సామర్థ్యాన్ని, హెలికాప్టర్ సాయంతో కీలక కార్యకలాపాలను చేపట్టగలిగే సదుపాయాన్ని స్వదేశీ డైవింగ్ సపోర్ట్ వెసల్‌కు జతపరిచారు. సముద్ర జలాల్లోపల సేవలందించగల 15 టన్నుల క్రేన్ కూడా ఉన్న ఈ నౌక ఎంతో ఉపయుక్తంగా మారే బహుముఖీన వేదిక కాబోతోంది.

నిస్తార్ జలప్రవేశానంతరం అది భారతీయ నౌకాదళ ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లో చేరడంతో, సముద్ర జలాంతర్భాగంలో భారత్ సైన్య బలం పెరగనుంది. అంతేకాకుండా హిందూ మహాసముద్ర ప్రాంతంలో దీని వ్యూహాత్మక నౌకా వాణిజ్య సత్తా ఇదివరకటి కన్నా మరింత శక్తిమంతం అవుతుంది.

# భాషల పేరిట అడ్డుగోడలొద్దు - పవన్ కల్యాణ్

**-హిందీ నేర్చుకుంటూనే మాతృభాషతో పయనిద్దాం**

**-భాష నేర్చుకోవడానికి ఆటంకాలు దేనికి**

**-మరో భాషను అంగీకరించడం ఓటమి కాదు**

**-రాజ్యభాష స్వర్ణోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి పవన్**

హైదరాబాద్, జులై 11:ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీ నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ.. దక్షిణ భారతీయ సినిమాల్లో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

భాష నేర్చుకోవడం ఓటమి కాదు..

తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ.. మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఉద్ఘాటించారు.

అడ్డుగోడగా భావించొద్దు..

విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాల్లో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే




తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని పవన్ అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషలపై గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని అన్నారు.

అన్ని భాషలకు సమున్నత గౌరవం

ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు..

# తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే - ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్, జులై 11: పదవుల కోసం తాను ఈ నిర్ణయం తీసుకోలేదని, తుది శ్వాస వరకు సమాజ సేవలో నిమగ్నమవుతానని, హిందూ సమాజం హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు..బీజేపీ అధిష్ఠానం తన రాజీనామాను ఆమోదించిన అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, సుమారు 11 సంవత్సరాల క్రితం ఇదే రోజున తాను బీజేపీలో చేరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పాటు హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ తరువాత బీజేపీ తనపై నమ్మకంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే టిక్కెట్టును ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించిందని ఆయన తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తాను పదవి కోసం, అధికారం కోసం లేదా వ్యక్తిగత కారణాల కోసం రాజీనామా చేయలేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. హిందుత్వ సేవ కోసమే తాను జన్మించానని, తుది శ్వాస వరకు హిందుత్వం కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణకు తాను ఎల్లప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.


సాహిత్యం సంగీతం
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
ప్రముఖ రచయిత
శ్రీ తిరుమల వెంకటస్వామి (టి.వి.స్వామి) గారు
రచించిన "కవితావిక"
కవితా సంపుటి ఆవిష్కరణ, అంకితోత్సవం
తేది : 12-07-2025 శనివారం సా॥ 6-00 గం॥లకు
వేదిక : కళా లలిత కళావేదిక, శ్రీ త్యాగరాయ గానసభ, హైదరాబాద్.
సభాధ్యక్షులు : ప్రసార కళా ప్రవీణ డా॥ వోలేటి పార్వతీశం గారు, విశ్రాంత కార్యనిర్వహణాధికారి, దూరదర్శన్
ముఖ్య అతిథి, ఆవిష్కర్త : పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు, పూర్వ ఉపకులపతి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి & కృతిస్వీకర్త : ఆచార్య కొలకలూరి మధుజ్యోతి గారు, పూర్వ ఉపాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
ఆత్మీయఅతిథులు : శ్రీ బండారుపల్లి రామచంద్రరావు గారు, ప్రముఖ ఆధ్యాత్మిక కవి, 'మానస' అధ్యక్షులు
శ్రీ సి.యస్. రాంబాబు గారు, విశ్రాంత సహాయసంచాలకులు, ఆకాశవాణి
ఆచార్య పి.వి.ఉమా శశి గారు, ప్రముఖ విద్యావేత్త
శ్రీ ఉమ్మడిసింగు రాఘవరావు గారు, ప్రముఖ కవి
గ్రంథకర్తస్పందన : శ్రీ టి.వి. స్వామి గారు, రచయిత
అందరికీ సాదర స్వాగతం
డా॥ లలితవాణి, మానస ఉపాధ్యక్షులు
కోకా భవాని, మానస కన్వీనర్

# వైస్-ఛాన్సలర్లు భారతదేశ మేధో భాగ్యానికి జ్యోతులు: డాక్టర్ సుకాంత మజుందార్




న్యూఢిల్లీ, జులై 11:గుజరాత్‌లోని కెవాడియాలో జూలై 10 నుండి 11 వరకు జరిగిన కేంద్ర విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశాన్ని విద్యా మంత్రిత్వ శాఖ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ కేంద్ర విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్; గౌరవనీయ విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్; విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు మరియు కేంద్ర విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు హాజరయ్యారు.

ముగింపు సమావేశంలో డాక్టర్ సుకాంత మజుందార్ తన ప్రసంగంలో సర్దార్ పటేల్ ఐక్యత, క్రమశిక్షణ మరియు విద్య యొక్క పరివర్తన శక్తిని విశ్వసించారని పేర్కొన్నారు. మన జాతీయ విద్యా విధానం 2020 యొక్క పునాది ఆయన దార్శనికత - భారతీయ విలువలలో పాతుకుపోయి భారతీయ విద్యను ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంగా మార్చే లక్ష్యంతో కూడిన దార్శనిక మరియు భవిష్యత్ సంస్కరణ. ఉన్నత విద్యలో మహిళల భాగస్వామ్యం కూడా గణనీయమైన వృద్ధిని సాధించిందని, 2014-15లో 1.57 కోట్ల నుండి 2021-22లో 2.07 కోట్లకు పెరిగిందని, ఇది 32% పెరుగుదలను సూచిస్తుందని మంత్రి అన్నారు. ఔఇఖ 2020 సాధించిన విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, స్వయం వంటి వేదికల ద్వారా విద్యలో సాంకేతికత ఏకీకరణ వేగవంతమైందని శ్రీ మజుందార్ పేర్కొన్నారు. 295 కి పైగా విశ్వవిద్యాలయాలు స్వయం కోర్సుల ద్వారా 40% వరకు విద్యా క్రెడిట్‌లను అనుమతించాయి.

ముగింపు సమావేశంలో డాక్టర్ సుకాంత మజుందార్ ప్రసంగిస్తూ, సర్దార్ పటేల్ ఐక్యత, క్రమశిక్షణ మరియు విద్య యొక్క పరివర్తన శక్తిని విశ్వసించారని అన్నారు. భారతీయ విలువలలో పాతుకుపోయినప్పటికీ భారతీయ విద్యను ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన దార్శనిక మరియు భవిష్యత్ సంస్కరణ అయిన మన జాతీయ విద్యా విధానం 2020కి పునాదిగా నిలిచింది ఆయన దార్శనికత. ఉన్నత విద్యలో మహిళల భాగస్వామ్యం కూడా గణనీయమైన వృద్ధిని సాధించిందని, 2014-15లో 1.57 కోట్ల మంది మహిళల నమోదు 2021-22లో 2.07 కోట్లకు పెరిగిందని, ఇది 32% పెరుగుదలను సూచిస్తుందని మంత్రి అన్నారు. ఎన్‌ఇపి 2020 విజయాలను హైలైట్ చేస్తూ, స్వయం వంటి వేదికల ద్వారా విద్యలో సాంకేతికత ఏకీకరణ వేగవంతం చేయబడిందని శ్రీ మజుందార్ పేర్కొన్నారు. 295 కి పైగా విశ్వవిద్యాలయాలు ూచింజంఓ కోర్సుల ద్వారా 40% వరకు విద్యా క్రెడిట్‌లను అనుమతించాయి. ఈ వేదిక ఇప్పుడు ఏటా దాదాపు 9 లక్షల సర్టిఫికెట్లను జారీ చేస్తోందని మంత్రి అన్నారు. జెఇఇ, నీట్, క్యూట్ లు 13 ప్రాంతీయ భాషలలో నిర్వహించబడుతున్నందున 2020 బహుభాషావాదాన్ని ప్రోత్సహించిందని ఆయన అన్నారు. ఎన్‌ఇపి 2020 విధాన చొరవల కారణంగా, భారతదేశం ఖిూ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2026లో అత్యుత్తమ పనితీరును కనబరిచింది: మొత్తం 54 భారతీయ సంస్థలు ర్యాంక్ పొందాయి, ఇది 2015 నుండి ఐదు రెట్లు పెరిగింది. విద్యార్థి-కేంద్రీకృత అభ్యాసానికి మూలస్తంభమైన అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ఇప్పుడు 2.75 కోట్లకు పైగా విద్యార్థులను నమోదు చేసుకుంది మరియు 1,667 ఉన్నత విద్యా సంస్థలను కలిగి ఉంది, వీటిలో చాలా వరకు కేంద్ర విశ్వవిద్యాలయాలు.

మరింత వివరిస్తూ డాక్టర్ మజుందార్ మాట్లాడుతూ, గౌరవనీయ ప్రధానమంత్రి దార్శనిక నాయకత్వం జాతీయ విద్యా విధానం 2020ని కేవలం సంస్కరణ మాత్రమే కాదు, భారతీయ విద్యలో పునరుజ్జీవనంగా నిర్ధారించిందని, భారతదేశ నాగరికతలో పాతుకుపోయి ప్రతి అభ్యాసకుడు ప్రపంచవ్యాప్తంగా ఆలోచించేలా సాధికారత కల్పించిందని అన్నారు. అన్ని డొమైన్‌లలో ఎన్‌ఇపి 2020 అమలును వేగవంతం చేయడం, విశ్వవిద్యాలయాలలో పరిశోధన మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేయడం, పరిశ్రమలు మరియు సంస్థలతో సహకారం మరియు ఛాంపియన్ ఈక్విటీ మరియు ఎక్సలెన్స్‌ను జంట లక్ష్యాలుగా పెంపొందించడం ద్వారా ఎన్‌ఇపి 2020ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి కీలక చర్యలు తీసుకోవాలని గౌరవనీయ మంత్రి ఎఅలకు పిలుపునిచ్చారు.

ముగింపు సమావేశంలో కార్యదర్శి , డాక్టర్ వినీత్ జోషి రెండు రోజుల సమావేశం నుండి తీసుకోవలసిన కీలకమైన అంశాలు మరియు అంచనాలను హైలైట్ చేశారు. NHEQF, NCrF మరియు నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడం కేవలం విధాన ప్రాధాన్యత కాదు - ఇది నిర్మాణాత్మక మార్పు. పరివర్తనను ఆలోచనాత్మకంగా కానీ ఆలస్యం లేకుండా సంస్థాగతీకరించాలి. మన పాఠ్యాంశాలు, బోధనా విధానం మరియు ఇంటర్న్‌షిప్‌లు వాస్తవ ప్రపంచ నైపుణ్య డిమాండ్లకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం ద్వారా మన విద్యార్థులను భవిష్యత్తు పనికి సిద్ధం చేయాలి. స్వయం మరియు ఆపార్‌వంటి వేదికలను బోధన-అభ్యాస పర్యావరణ వ్యవస్థలో పొందుపరచాలి.

# పొలంలో ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి

నిర్మల్,జులై 11:నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. అల్లంపల్లి గ్రామానికి చెందిన పేల్యారావ్ సింగ్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కేజీవీల్ నడుపుతున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పింది.

కేజీవీల్స్ బురదలో మునిగి బోల్తాపడి కింద చిక్కుకుని పేల్యారావ్ సింగ్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. దీంతో స్థానికులు మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. పేల్యారావ్‌సింగ్‌కు భార్య, ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కరీంనగర్, జులై 11:పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐటీఐ ప్రాంగణంలో ఎమ్మెల్యే విజయరామారావుతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొక్కలను పెంచితేనే పర్యావరణన్ని కాపాడుకోవచ్చుని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటాలని కోరారు. పట్టణంలోని బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని అన్నారు.

ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం నాటిన 550 మొక్కలు వచ్చే సంవత్సరం నిర్వహించే వన మహోత్సవం నాటికి సంరక్షించాలని అన్నారు. మార్కెట్ కమిటీల చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, ఆర్డీఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసీల్దార్ రాజయ్య పాల్గొన్నారు.

# కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్.. కొడుకుపై మెయింటెనెన్స్ కేసు

నల్గొండ, జులై 11:ఉన్న ఇల్లుని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదని, తన ఇల్లు తనకే ఇప్పించాలని కోరుతూ కొడుకుపై ఆర్డీఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో బాధిత కుటుంబం న్యాయం చేయాల్సిందిగా కోరుతూ శుక్రవారం గ్రామ పంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్యకు కొడుకు రాములు, కూతురు అలివేలు ఉన్నారు. ఇరువురికి వివాహాలయ్యాయి.

అయితే ఇటీవలి కాలంలో కొడుకు రాములు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని పేర్కొంటూ తండ్రి చంద్రయ్య ఆర్డీఓకు ఫిర్యాదు చేశాడు. కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్ చేయడంతో కొడుకు ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా ఆర్డర్ కాపీ తెచ్చుకున్నాడు. 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న తమను పిల్లలతో సహా బయటకు పంపితే బ్రతికేది ఎట్లా అని కొడుకు రాములు ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పినా వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయంపై నల్లగొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేసినట్లు చెప్పాడు. వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులను

# ఘర్.. ముఫ్త్ బిజ్లీ యోజన పురోగతిపై చర్చించడానికి ఎంఎన్ఆర్ఇ కార్యదర్శి ఒడిశా ప్రధాన కార్యదర్శితో సమావేశం




న్యూఢిల్లీ, జులై 11:నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్ సారంగి ఒడిశా ప్రధాన కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా మరియు ఒడిశా రాష్ట్ర ఇతర సీనియర్ అధికారులతో జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ మరియు భారత ప్రభుత్వ రెండు ప్రధాన కార్యక్రమం అయిన ప్రధాన మంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన గురించి చర్చించడానికి సమావేశం నిర్వహించారు.

భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ పరివర్తనకు నాయకత్వం వహించడానికి ఒడిశా బలమైన స్థానంలో ఉందని ప్రధాన కార్యదర్శి ఉద్ఘాటించారు. నీటి లభ్యత, పెద్ద ఎత్తున పునరుత్పాదక ఇంధనాన్ని ఏకీకృతం చేయడం మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక సవాళ్లను అంగీకరిస్తూనే, రాష్ట్ర వ్యూహాత్మక తీరప్రాంత స్థానం, బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ మరియు చురుకైన విధాన చట్రం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పన్నాలకు ప్రపంచ ఎగుమతిదారుగా ఒడిశా ఎదగడానికి అనుకూలమైన పరిస్థితులను అందిస్తుందని ఆయన గుర్తించారు. భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ స్కేల్ అప్‌లో కీలక పాత్ర పోషించడానికి ఒడిశా ప్రత్యేకంగా ఉందని మరియు ముఖ్యంగా పారదీప్ మరియు గోపాల్‌పూర్ వంటి కీలక ఓడరేవుల సమీపంలో గ్రీన్ అమ్మోనియా/గ్రీన్ మిథనాల్ వంటి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పన్నాల ఉత్పత్తి కోసం దేశీయ పెట్టుబడిదారుల నుండి రాష్ట్రం గణనీయమైన ఆసక్తిని ఆకర్షిస్తోందని ఓఔఖీఇ కార్యదర్శి హైలైట్ చేశారు.

ఈ సమావేశంలో ఒడిశా ప్రభుత్వం, కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు ప్రముఖ గ్రీన్ హైడ్రోజన్ డెవలపర్‌ల నుండి సీనియర్ అధికారులు, ముఖ్యంగా గోపాల్‌పూర్‌లోని ూఇజిలో పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్/గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుల అభివృద్ధిలో కీలకమైన సవాళ్లపై చర్చించారు.

# 5,600 ఈ-ట్రక్కులు, పరిశుభ్రమైన నగరాలు:పిఎం ఇ-డ్రైవ్ భారతదేశ హరిత సరుకు రవాణా విప్లవాన్ని వేగవంతం చేసింది



న్యూఢిల్లీ, జులై 11:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో మరియు కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి మార్గదర్శకత్వంలో, భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పిఎం ఇ-డ్రైవ్ చొరవ కింద ఎలక్ట్రిక్ ట్రక్కులకు (ఇ-ట్రక్కులు) ఆర్థిక ప్రోత్సాహకాలను అందించడానికి ఒక కొత్త పథకాన్ని ప్రారంభించింది. దేశం శుభ్రమైన, సమర్థవంతమైన మరియు స్థిరమైన సరుకు రవాణా రవాణాకు పరివర్తన చెందడాన్ని వేగవంతం చేసే లక్ష్యంతో, భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ ట్రక్కులకు ప్రత్యక్ష మద్దతును అందించడం ఇదే మొదటిసారి.

ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి ప్రస్తావిస్తూ, "డీజిల్ ట్రక్కులు మొత్తం వాహన జనాభాలో కేవలం 3% మాత్రమే ఉన్నప్పటికీ, రవాణా సంబంధిత గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 42% వాటాను కలిగి ఉన్నాయి మరియు వాయు కాలుష్యాన్ని గణనీయంగా తీవ్రతరం చేస్తున్నాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో రూపొందించబడిన ఈ మార్గదర్శక పథకం, ఎలక్ట్రిక్ ట్రక్కులకు భారతదేశం యొక్క మొట్టమొదటి అంకితమైన మద్దతును సూచిస్తుంది. ఇది మన దేశాన్ని స్థిరమైన సరుకు రవాణా, పరిశుభ్రమైన భవిష్యత్తు మరియు 2047 నాటికి విక్షిత్ భారత్ సాకారం వైపు నడిపిస్తుంది, 2070 నాటికి మన నికర-సున్నా ఉద్గారాల లక్ష్యంతో సమలేఖనం చేస్తుంది."

ఈ పథకం కింద, సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కింద నిర్వచించబడిన విధంగా ఔ2 మరియు ఎన్3 కేటగిరీ ఎలక్ట్రిక్ ట్రక్కులకు డిమాండ్ ప్రోత్సాహకాలు విస్తరించబడతాయి.

ఎన్2 కేటగిరీలో 3.5 టన్నుల కంటే ఎక్కువ మరియు 12 టన్నుల వరకు స్థూల వాహన బరువు కలిగిన ట్రక్కులు ఉన్నాయి.

ఎన్3 కేటగిరీలో 12 టన్నుల కంటే ఎక్కువ మరియు 55 టన్నుల వరకు ఉంచి ఉన్న ట్రక్కులు వర్తిస్తాయి. ఆర్టిక్యులేటెడ్ వాహనాల విషయంలో, ప్రోత్సాహకాలు ఔ3 కేటగిరీకి చెందిన పుల్లర్ ట్రాక్టర్‌కు మాత్రమే వర్తిస్తాయి.

విశ్వసనీయత మరియు పనితీరును నిర్ధారించడానికి, ఈ పథకం సమగ్ర తయారీదారు-ఆధారిత వారంటీలను తప్పనిసరి చేస్తుంది.

స్థోమతను ప్రోత్సహించడానికి, ప్రోత్సాహక మొత్తం ఎలక్ట్రిక్ ట్రక్ యొక్క ఉంచిపై ఆధారపడి ఉంటుంది, గరిష్ట ప్రోత్సాహకం వాహనానికి ?9.6 లక్షలుగా నిర్ణయించబడుతుంది. ఈ ప్రోత్సాహకాలను కొనుగోలు ధరలో ముందస్తు తగ్గింపుగా అందించబడుతుంది మరియు మొదట వచ్చిన వారికి ముందుగా అందించే ప్రాతిపదికన పిఎం ఇ-డ్రైవ్ పోర్టల్ ద్వారా ూఇఓలకు తిరిగి చెల్లించబడుతుంది.

ఈ పథకం దేశవ్యాప్తంగా సుమారు 5,600 ఇ-ట్రక్కుల విస్తరణకు మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. ఢిల్లీలో నమోదైన 1,100 ఇ-ట్రక్కుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేయబడింది, దీని అంచనా వ్యయం -100 కోట్లు, రాజధాని యొక్క తీవ్రమైన గాలి నాణ్యత సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ఉంది.

ప్రయోజనం పొందనున్న కీలక రంగాలలో సిమెంట్ పరిశ్రమ, ఓడరేవులు, ఉక్కు మరియు లాజిస్టిక్స్ రంగం ఉన్నాయి. వోల్వో ఐషర్, టాటా మోటార్స్ మరియు అశోక్ లేలాండ్ వంటి అనేక ప్రముఖ ఓఇఎంలు ఇప్పటికే భారతదేశంలో ఎలక్ట్రిక్ ట్రక్కుల తయారీలో నిమగ్నమై ఉన్నాయి, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత కింద స్వదేశీ సామర్థ్యాలను పెంచుతున్నాయి.

# జనవరి 26 వరకు యాదాద్రి 5వ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి : నవీన్ మిట్టల్



నల్గొండ, జులై 11:యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని 5వ యూనిట్ పనులను జనవరి, 2026 నాటికి పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను రాష్ట్ర జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్‌తో కలిసి సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ను, పవర్ స్టేషన్‌కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డ్, తదితర యూనిట్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిశీలించారు. వైటీపీఎస్ సమావేశ కార్యాలయంలో ఇంజినీరింగ్, బీహెచ్‌ఈఎల్, జెన్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. జనవరి నుండి విద్యుత్‌కు ఏర్పడే డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టౌన్‌షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎన్.హరీశ్ మాట్లాడుతూ.. వైటీపీఎస్‌కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలన్నారు. ప్రాజెక్ట్ ఆవరణలోని స్క్రాప్‌ను తొలగించాలని చెప్పారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వే పనులు చేపట్టాలని, 2047 విజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలని సూచించారు.

బీహెచ్‌ఈఎల్ పవర్ డైరెక్టర్ తీజేందర్ గుప్తా మాట్లాడుతూ.. బీహెచ్‌ఈఎల్ తరపున ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా అధికారులు ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, వైటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ రమేశ్ బాబు, కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు, బీహెచ్‌ఈఎల్ సీఈ సురేశ్, ఈడీ వినోద్ జాకబ్ పాల్గొన్నారు.

# వీరయ్య మృతి పార్టీకి తీరని లోటు.. బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి



కరీంనగర్, జులై 11:సింగిల్ విండో మాజీ చైర్మన్ గంప వీరయ్య స్వగ్రామం బొమ్మనపల్లిలో గుండెపోటుతో మృతి చెందడం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు.

మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గంప వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు.

అనంతరం మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్న క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసే గొప్ప వ్యక్తిని అన్నారు.

సింగిల్ విండో చైర్మన్ గా రైతులకు అనేక సేవలు అందించాలని కొనియాడారు.

వారి కుమారులు గంప చంద్రశేఖర్, మదన్మోహన్, రాజులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ తేరాల సత్యనారాయణ, హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బదుకోలు సురేందర్ రెడ్డి, పరశురాములు, గంప సంపత్, ఎండి సోహెల్ తదితరులున్నారు.

# పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కిట్ల పంపిణీ

ఖమ్మం, జులై 11:ఇల్లెందు మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పారిశుధ్య కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణం గోవింద్ సెంటర్ పాకాల రోడ్డు సెంట్రల్ డివైడర్ మధ్యలో, అలాగే చెరువు కట్ట లేక్ పార్క్ నందు మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు, మహిళా సంఘాలతో కలిసి మొక్కలు నాటారు.




# ఇంటర్నెట్లో రికార్డు సృష్టించిన జపాన్

## –ఒక సెకనులో నెట్‌ఫ్లిక్స్ మొత్తం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు...

న్యూఢిల్లీ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జపాన్‌లో ఇప్పుడు ఇంటర్నెట్ రికార్డు సృష్టించింది. ఫాస్టెస్ట్ ఇంటర్నెట్‌ను ఆ దేశం రూపొందించింది. ఒక సెకనుకు 1.02 పెటాబిట్స్ వేగంతో పనిచేసే ఇంటర్నెట్ సేవల్ని కనుగొన్నారు. ఆ వేగంతో కేవలం సెకనులోనే నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేయవచ్చు అని పరిశోధకులు చెబుతున్నారు. భారత్‌తో పోలిస్తే జపాన్‌లో బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ స్పీడ్ 16 మిలియన్ల సార్లు ఎక్కువ అని తెలిసింది. ఇండియాలో సగటు ఇంటర్నెట్ స్పీడ్ 63.55 ఎంబీపీఎస్. నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ ప్రకారం అమెరికాలో ఇంటర్నెట్ మూడు రెట్లు అధిక వేగంతో పనిచేస్తుంది. జపాన్ ఎన్ఐసీటీతో కలిసి పనిచేస్తున్న ఫోటోనిక్ నెట్వర్క్ ల్యాబ్ టీమ్‌తో పాటు సుమితోమా ఎలక్ట్రిక్, యురోపియన్ పార్ట్నర్స్ కొత్త తరహా టెక్నాలజీని రూపొందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన నెట్వర్క్‌గా భావిస్తున్నారు. సుమారు 1808 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యానికి డేటాను కేవలం సెకనులో పంపిస్తున్నారు. 19 కోర్స్ ఉన్న స్పెషల్ ఆప్టిక్ కేబుల్ ద్వారా ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. కొత్త ఇంటర్నెట్ స్పీడ్‌తో జపాన్‌లో .. ఇంగ్లీష్ వికీపిడియాను 10వేల సార్లు కేవలం ఒక్క సెకనులోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లీష్ వికీపిడియాసుమారు 100 జీబీ స్పేస్ వాడుతుంది. కావాలనుకుంటే 8కే వీడియోలను కేవలం సెకనులో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటర్నెట్ కోసం వాడే ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను సుమిటోమో ఎలక్ట్రిక్ సంస్థ డిజైన్ చేసింది. ఎన్ఐసీటీ దానికి కావాల్ఇసన ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ణు నిర్మించింది. ప్రతి 86.1 కిలోమీటరు దూరానికి ట్రాన్స్‌మిటర్లు, సిరీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్‌లను ఎన్ఐసీటీ పరిశోధకులు వాడారు. ఈ లూప్స్ ద్వారా సిగ్నల్స్ 21 సార్లు పాస్ అయ్యాయి. మొత్తం 1808 కిలోమీ దూరాన్ని .. రికార్డు బ్రేకింగ్ స్పీడ్‌తో 180 డేటా స్ట్రీమ్స్ తీసుకెళ్లినట్లు గుర్తించారు.

# 9 ఉగ్ర స్థావరాలను కచ్చితత్వంతో ధ్వంసం చేశాం: అజిత్ ధోవల్



చెన్నై, జులై 11: జాతీయ భద్రతా సలహారు అజిత్ దోవల్ ఆపరేషన్ సింధూర్‌పై ప్రశంసలు కురిపించారు. ఐఐటీ మద్రాస్ స్నాతకోత్సవ కార్యక్రమంలో దోవల్ మాట్లాడారు. చాలా కచ్చితత్వంతో 9 ఉగ్ర స్థావరాలను ఇండియా టార్గెట్ చేసిందని, ఆపరేషన్ సింధూర్ సవయంలో ఒక్క టార్గెట్‌ను కూడా మిస్ కాలేదన్నారు. సరిహద్దు తీవ్ర వాదాన్ని అంతం చేయడంలో భారత్ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి నట్లు చెప్పారు. ఎవరు ఎక్కడ ఉన్నారో తెలుసుకుని, చాలా కచ్చితత్వంతో ఆపరేషన్ కొనసాగించినట్లు వెల్లడిం చారు. మే 7వ తేదీన రాత్రి ఒంటి గంట తర్వాత ఆ ఆపరేషన్ మొత్తం 23 నిమిషాలు పాటు సాగిందన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఇమేజ్ లేదా ఫోటోను చూపించగలరా అని ధోవల్ ప్రశ్నించారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## –త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనలు

## –33 జిల్లాల నాయకుల సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );విద్యా ఉద్యోగ రాజకీయపరంగా వెనుకబడిన ఒడ్డరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న ప్రదాన డిమాడ్ తో త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటన చేయాలని వడ్డెర సంఘం జాతీయ నేత వేముల వెంకటేష్ సంతాప సభలో హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశం లో 33 జిల్లాలకు చెందిన వడ్డెర సంఘం ముఖ్య నాయకులు సమావేశం ఏకగ్రవంగా తీర్మానించింది. ఈ సమావేశం లో ఏడుకొండలు, పీట్ల శ్రీధర్, వేముల రామకృష్ణ, మొగిలి, వల్లెపు శివ, పిట్ల గోపాల్, లక్ష్మీకాంతయ్య, లోకనాథం, మారయ్య, వల్లెపు గణేష్ ,పల్లెకు, రమేష్, భవాని విజయలక్ష్మి పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



ఖమ్మం, జులై 11: తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వాసులు ఉప్పలపాటి రాజేంద్రప్రసాద్, ఉమా ఆర్థిక సహకారంతో విద్యానగర్ కాలనీలో గల మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, షూస్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్లు, టైలు, బెల్ట్‌లు, ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా దాతల సహకారంతో విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యానగర్ కాలనీ వాసి తాళ్లూరి మధు, సుజాత దంపతుల కుమార్తె మణి చందన ద్వారా రూ.5 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, వాసిరెడ్డి మురళి, సీపీఐ మండల కార్యదర్శి దుగ్గరాశి వెంకన్న, హెచ్ఎం నజియా, మాజీ ఎంపీపీ, సెక్రటరీ సురేశ్‌కుమార్, సభ్యులు సామినేని నాగేశ్వర్‌రావు, శివరామకృష్ణ, సీతారామశాస్త్రి, రాజేంద్రప్రసాద్, పాండురంగారావు, కామేశ్వరరావు, సాయిబాబా, ధర్మారావు, మైనేని నాగేశ్వరరావు, గురుమూర్తి, మోహన్ లాల్, తోట సమ్మయ్య, నసీరుల్లా, భాస్కరరావు పాల్గొన్నారు.

# కాయకల్ప అవార్డుకు కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఎంపిక

కరీంనగర్, జులై 11: జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో అండజేసే కాయకల్ప అవార్డుకు కోరుట్ల ప్రభుత్వ వంద పడకల ఏరియా ఆసుపత్రి ఎంపికైంది. ఉత్తమ వైద్య సేవలతోపాటు శుచి, శుభ్రతలో ఉత్తమ ప్రమాణాలు పాటించే దవాఖానలకు ఈ అవార్డును అందజేస్తారు. శుచి, శుభ్రతలో 2024–25వ సంవత్సరంలో కోరుట్ల ఏరియా ఆసుపత్రి 86.92 శాతం ప్రమాణాలు సాధించి 11వ స్థానాన్ని దక్కించుకుంది.

దవాఖానలోని స్వచ్ఛత, రోగులకు, వారి అటెండెంట్లకు అందుతున్న సదుపాయాలు, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ, ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, పారిశుధ్యం, రికార్డుల నమోదు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ ఆరోగ్య మిషన్ బృందం స్కోరింగ్ ఇస్తుంది. ఈ అంశాల్లో కోరుట్ల ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలోనే 11వ స్థానంలో నిలవడం సంతోషంగా ఉన్నదని దవాఖాన సూపరింటెండెంట్ సునీతరాణి హర్షం వ్యక్తంచేశారు. కాయకల్ప ఆవార్డులో 11వ స్థానంలో నిలిచిన దవాఖానకు అభివృద్ధి కోసం రూ. లక్ష పారితోషికంతో పాటూ ప్రశాంస పత్రం అందనున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

## – మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి తెలివి ప్రదర్శిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సాగునీటి పంపిణీ విషయంలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి పుట్టక ముందు ముత్తాత పుట్టక ముందు ఉన్న ఆయకట్టును కూడా కాంగ్రెస్‌లో కలుపుకున్నడు. 400 ఏండ్ల కింద కాకతీయ రెడ్డి రాజులు కట్టించిన చెరువులు కూడా కాంగ్రెస్ చేసిందా..? నిజాంలు కట్టిన ప్రాజెక్టులు కూడా అందులో కలుపుకున్నడు. ఎన్నో ప్రాజెక్టులు గోదావరి, కృష్ణా 1956 ముందు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి. 16 లక్షల ఎకరాలకు ఏపీ ఏర్పాటుకు ముందే నీటి పారుదల సౌకర్యం ఉంది. ఇది కూడా కలుపుకొని 54 లక్షల ఎకరాలకు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. 1956లో రాష్ట్ర బడ్జెట్ 19 కోట్లు, ఆనాటి వంద రూపాయలు ఈనాటి 10,434 రూపాయలకు సమానం. ఆనాటి రూపాయి నేడు 104 రూపాయలకు సమాధానం. బీఆర్ఎస్ హయాంలో 17 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, 31 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేసాం. మొత్తం 48లక్షల ఎకరాలకు సాధించినం. ప్రజల్ని తప్పుదోవ పట్టించే అతి తెలివి ఉపయోగించి, పదేండ్లు కాంగ్రెస్ పాలించింది, ఇచ్చిన ఆయకట్టు కేవలం కొత్త, స్థిరీకరణ కలిపి ఆరు లక్షల ఎకరాలు మాత్రమే. మేము ఇచ్చింది 48 లక్షలు, పదేండ్ల కాంగ్రెస్ ఇచ్చింది ఆరు లక్షల ఎకరాలు మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న వడ్డీ వ్యాపారి అరెస్ట్

హైదరాబాద్, జులై 11: గంజాయి విక్రయిస్తున్న వడ్డీ వ్యాపారిని సికింద్రాబాద్ డిటిఎఫ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన శుక్రవారం నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డిటిఎఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూరకు చెందిన చెన్న రమేష్ గౌడ్(27) వృత్తి రీత్యా వడ్డీల వ్యాపారనీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో నాలుగు భవనాలు ఉండగా లక్షల్లో వడ్డీల వ్యాపారం చేస్తున్నాడు. సంపాదనపై మరింత ఆశ పెంచుకుని గంజాయి వ్యాపారం మొదలు పెట్టాడు. ఒరిస్సా నుంచి గంజాయిని తెప్పిస్తూ గుట్టు చప్పుడు కాకుండా నగరంలో అవసరమున్న వ్యక్తులకు తన బైకుపై తీసుకువెళ్లి ఇస్తూ డబ్బులు సంపాదించుకు టున్నాడు. మల్లాపూర్ నుంచి కోఠి వైపు గంజాయిని బైక్‌పై తీసుకెళ్తున్నట్లు సమాచారం అందుకున్న సికింద్రాబాద్ డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీసులు నారాయణగూడలోని వైఎంసిఏ వద్ద అతని వాహనంను ఆపి తనఖీ చేయగా 4.5 కేజీల గంజాయి లభించింది. గంజాయితో పాటు రూ.20 వేల నగదు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# భద్రాద్రి ఘటనపై బీజేపీ రామచంద్రా నోరు తెరవరేం? : కేటీఆర్

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి (ఈవో)పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్

## -ఎల్కేజి నుండి పియుసి వరకు ఉచిత బస్సు ప్రయాణం

బెంగళూరు జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో ఒఐఉ (లోయర్ కిండర్ గార్టెన్) నుండి ఖజఅ (ప్రీ–యూనివర్శిటీ కోర్సు) వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి ఆ.ఐ. శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా.. "ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో ఒఐఉ నుండి ఖజఅ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది" అని డిప్యూటీ సిఎం ఆ.ఐ. శివకుమార్ చెప్పారు.

# పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా గోరింటాకు మహోత్సవం

కరీంనగర్, జులై 11:మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతీ ఏటా ఈ సంప్ర దాయాన్ని మహిళలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని అనురాధ, అరుణ్, జెమ్లానాయక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పీసీ ఘోష్ కమిషన్‌కు అదనపు సమాచారం అందించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కమిషన్‌ను కలిసి అదనపు సమాచారం అందించాం. కమిషన్ నిన్న సమయం ఇచ్చారు. నిన్న కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నాను అని కమిషన్‌ను రిక్వెస్ట్ చేయగా అంగీకరించారు. వారిచ్చిన సమయం ప్రకారం, ఈరోజు కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందించాం. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దృష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెటరీ గారికి లేఖ రాశాను. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగాను. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారం క్రోడీకరించి నోట్ రూపంలో ఇవ్వడం జరిగింది. మా సమాచారం అధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆరు సార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. అంతే కాదు మూడు సార్లు శాసన సభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలను కమిషన్‌కు అందించాం. లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమం అయినటువంటిది. ఆరు సార్లు క్యాబినెట్ అప్రూవల్ వివరాలను, మూడు సార్లు అసెంబ్లీ ఆమోదం, చర్చ వివరాలను కమిషన్‌కు డాక్యుమెంట్లతో సహా అందించామని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం మాకు అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు. కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తున్న బీజేపీ : ఖర్గే



భువనేశ్వర్, జులై 11: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేఅన్నారు.

ఒడిశాలో జరిగిన సంవిదాన్ బచావో సమావేశ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనులు, ఈ దేశ యువత తమ హక్కుల కోసం బీజేపీ పాలనలో పోరాడాల్సి ఉంటుందన్నారు. ఒడిశాలోని దళితులు, ప్రభుత్వ ఆఫీసర్లపై బీజేపీ మద్దతుదారులు అటాక్ చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. పేదలు, దళితులు, గిరిజనులు తమ హక్కుల కోసం పోరాటం చేయడం నేర్చుకోకుంటే వాళ్లను బీజేపీ తుడిచి వేస్తుందని అన్నారు.

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం 160 పీఎస్‌యూలను ఏర్పాటు చేస్తే, బీజేపీ వాటిల్లో 23ను ప్రైవేటు పరం చేసిందన్నారు.

# నృసింహుని సన్నిధిలో మోత్కుపల్లి జన్మదిన వేడుకలు

## -మోత్కుపల్లిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాజకీయ దురంధరుడుమాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం యాదగిరిగుట్ట లో ఘనంగా జరిగాయి. ఆలేరు నియోజకవర్గంలోని పలువురు నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఆయనను కలిసి శుభాకాంక్షలతో ముంచెత్తారు.

తన పుట్టినరోజుని సందర్భంగా యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత కుటుంబ సమేతంగా గర్భగుడిలో శ్రీ స్వామి మూలవర్యులకు నమస్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదాశీర్వచనం మండపంలో దేవస్థానం పక్షాన ఏ ఈ ఓ గజవెల్లి రమేష్ బాబు మోత్కుపల్లికి శ్రీ స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కొండ దిగువన అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి కూడా ఆయన ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోత్కుపల్లి వెంట ముకుంద రెడ్డి , దడిగే ఇస్తారి, పల్లెపాటి బాలయ్య , కసావు శ్రీనివాస్,ఆరె శ్రీను, మచ్చ నరసింహ, అనంతుల నరసింహారెడ్డి, మిట్ట వెంకటయ్య ఉన్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సింగారపు రాజుకు దళిత రత్న అవార్డు



వరంగల్, జులై 11:హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన సింగారపు రాజు(అంబేద్కర్ రాజు) దళిత బహుజనుల సమస్యల పై నిరంతం పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. సింగారపు రాజు 2000 సంత్సరం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీల అనేక సమస్యలు హక్కుల కోసం అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తున్నారు. ఆయన చేసిన సేవలను, కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్డుతో సత్కరించింది.

అవార్డును డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామం జయంతి ఉత్సవాల కమిటీ రవీంద్ర భారతి అందజేశారు.

ఈ మేరకు మంత్రి కొండ సురేశ క్యాంప్ కార్యాలయంలో సురేశ్ చేతుల మీదుగా గురువారం అందుకున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా రాజు మట్లాడుతూ.. అవార్డు రావడానికి సహకరించి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న రాజును ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర నాయకులు రమేశ్, జిల్లా నాయకులు రవి, వెంకటేశ్వర్లు, మిత్రులు సింగారపు యాకయ్య ప్రసాద్, మధుకర్, శ్రీకాంత్, గౌస్మయాలు అభినందించారు.

# మత్తడి పోచమ్మకు చెల్మెడ, ఏనుగు మనోహర్ ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు(తూర్పు వాడ)కులస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా మత్తడి పోచమ్మ ఆలయంలో అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, మారం,కుమార్,నీలం శేఖర్,జోగిని శంకర్, కొండ నర్సయ్య, కొండ కనకయ్యడ లైశెట్టి మల్లేశం, పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు గోస్కుల రవి,కొమురయ్య, ఐలవేని రాజేందర్,రవి,తిరుపతి, పోతు అనిల్,రాకేష్,వేణు,సాయి, విజయ్ యాదవ్, రామతీర్థం వెంకన్న,మల్లేశం, వాసాల శ్రీనివాస్, బాలయ్య,కుమార్ తదితరులు ఉన్నారు.

# 'లేబర్ కార్డుదారులకు ఉచిత వైద్య పరీక్షలు'

ఖమ్మం, జులై 11: భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నిర్వహించింది. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగం కార్మికులకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ప్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రీషన్, కార్పెంటర్, పెయింటర్స్, బ్రిక్స్ వర్కర్స్, గ్లాస్ వర్కర్స్ తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, హెచ్‌డిఏ, బ్లడ్, మిటమిన్ డి, ఈసిజి, హెపటైటీస్ బి, సి, పిఎఫ్‌టి, ఊపిరితిత్తుల పరీక్షలు, కాన్సర్, ఎయిడ్స్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# హైదరాబాద్‌లో ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ రోడ్‌షో

హైదరాబాద్, జూలై 11, (ఎక్స్ ప్రెస్ న్యూస్ );? ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2025 కోసం అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రోడ్‌షో కార్యక్రమాలలో భాగంగా రెండో ఎడిషన్‌ను హైదరాబాద్‌లోని ఈఅఅఎ ప్రాంగణంలో నిర్వహించారు.ఢిల్లీ తర్వాత రెండో రోడ్‌షోగా నిలిచిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ఎగుమతిదారులు, సోర్సింగ్ కన్సల్టెంట్లు, వ్యాపార సంఘాలు పాల్గొన్నారు. ఇది 2025 సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు గ్రేటర్ నోయిడాలో జరగనున్న జఖమొ 2025 షోకు మద్దతుగా, ఉత్తరప్రదేశ్ సామర్థ్యాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే లక్ష్యంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాకేష్ సచన్, క్యాబినెట్ మంత్రి ఎంఎస్ఎంఈ, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు, సిరికల్చర్, హ్యాండ్లూమ్ డ టెక్స్టైల్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం హాజరయ్యారు.ఆయనతో పాటు రాజ్ కమల్ యాదవ్ , అదనపు కమిషనర్ పరిశ్రమలు, సురేష్ కుమార్ సింఘాల్,




ఈఅఅఎ అధ్యక్షులు, ఆర్. రవికుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు సుదీప్ సర్కార్, ఇండియా ఎక్స్పొసిషన్ మార్ట్ లిమిటెడ్ హాజరయ్యారు. రాకేష్ సచన్ మాట్లాడుతూ, "ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం దేశ అభివృద్ధికి ఇంధనంగా మారింది. ఇది పరిశ్రమలు, ఓాఓఇబ, కళాకారులు, యువతకు ప్రపంచ వేదికను అందిస్తోంది. UPITS ప్లాట్‌ఫామ్ ద్వారా ాఆఖ ఉత్పత్తులు, హ్యాండ్లూమ్, ఫుడ్ ప్రాసెసింగ్, , రిన్యూవబుల్ ఎనర్జీ వంటి రంగాలలో ఉన్న సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాం," అన్నారు.

రాజ్ కమల్ యాదవ్ మాట్లాడుతూ, "UPITS 2025 భారతదేశంలో ఏ రాష్ట్రం నిర్వహించిన తొలి అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్. గత ఏడాది ఈ వేదిక ద్వారా 500–600 కోట్లు విలువైన వ్యాపారం స్థానిక కళాకారులకు లభించింది. ఒక కళాకారుడికి ప్రముఖ సంస్థ తనిష్క్ నుంచి ఆర్డర్ రావడం ఇందుకు నిదర్శనం."ఈఅఅఎ అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, యుపిప్రభుత్వం తీసుకుంటున్న ఉమ్మడి ప్రదర్శనల ద్వారా దేశవ్యాప్తంగా వ్యాపారవృద్ధికి సహకారం అందుతుందని తెలిపారు.

# అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో ఘనంగా కెప్టెన్స్- వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం




కరీంనగర్, జులై 11:(నేటినిజం ప్రతినిధి) విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని, వారికి నాయకత్వ లక్షణాలను అలవర్చుకునేందుకు అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో నిర్వహింపబడిన వివిధ విభాగాల క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు నాయకత్వపు లక్షణాల విశిష్టతను తెలిపాలని, వాటిని అమలుపరచడానికి కావలసినటువంటి పద్ధతులను సైతం వారికి చక్కగా వర్ణించినట్లయితే నాయకత్వం లక్షణాలు పెంపొందించుకుంటారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు నూతనోత్సాహం కలిగించడానికి, వారికి ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి సమాజంలో ఎదురవుతున్నటువంటి సమస్యలను పరిష్కరించే విధానాలను సైతం ప్రత్యక్షంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో తెలియపరచడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం జరిగిందని, ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు పాఠశాలలో వేడుకగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు.

ధ్రువ విభాగం కెప్టెన్, వైస్ కెప్టెన్ : వి అభిరుత్విక్, ఎం. సాయి రిశ్వంత్, లక్ష్యా విభాగం కెప్టెన్, వైస్ కెప్టెన్: టీ.సాకేత్, పి.శివభార్గవ్ సరస్ విభాగం కెప్టెన్, వైస్ కెప్టెన్ బి.శివ సాయి ఆదిత్య, ఏ కతీక, తేజస్ విభాగంకెప్టెన్, వైస్ కెప్టెన్ ఆర్. రాహుల్, సుమయ్య సాదఫ్ ఉన్నారు.

నూతన ఎన్నికైన కెప్టెన్స్ వైస్ కెప్టెన్స్ చే ప్రమాణం చేయించారు.


వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటి నిజం ప్రతినిధి): వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రాజన్న గుడిలో కోడెల మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బండి సంజయ్ మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయురారోగ్యాలతోటి ప్రజలకు సేవలు చేయాలని కోరుకున్నారు. ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మ సేవకులు కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్ ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకున్నారు. వారు కష్టపడ్డ తీరును గుర్తుంచుకొని వారి పార్లమెంట్ పరిధిలోని బీద విద్యార్థులందరికీ సైకిళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గానికి త్వరలో సైకిళ్ల పంపిణీ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, నాయకులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మత్తడి పోచమ్మ సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# కొరడా ఝులిపిస్తున్న ఈగల్..

**-ఫలితాలు ఇస్తున్న ఆపరేషన్ ఫ్లష్ అవుట్**
**-పోలీస్, సిఆర్పి ఆర్పీఎఫ్ ఈగల్ టీం సంయుక్త ఆపరేషన్**
**-రైళ్లలో విస్తృత తనిఖీలు**
**-మొన్న భారీ ఎత్తున గంజాయి, నేడు చాక్లెట్ గంజాయి స్వాధీనం?**



అమరావతి, జులై 11:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదకద్రవ్య రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం చేస్తున్న పలు ఆపరేషన్లు విజయవంతం అవుతున్నాయి. రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాల రవాణా, క్రయవిక్రయాలను నియంత్రించేందుకు ప్రత్యేక ఈగల్ టీం సైతం స్థానిక పోలీస్, ఆర్పిఎఫ్, సిఆర్పిఎఫ్ తో కలిసి సంయుక్త ఆపరేషన్ చేస్తుంది.

ఆపరేషన్ ఫ్లష్ఔట్ లో భాగంగా రైల్వే, బస్, వంటి కీలక రవాణా వ్యవస్థలు, ప్రధాన రహదారులపై తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో పెద్ద ఎత్తున గంజాయి సైతం పట్టుపడుతోంది. తాజాగా లా అండ్ ఆర్డర్ పోలీస్, జిఆర్పిఎఫ్, ఆర్ పి ఎఫ్, ఈగల్ టీం సంయుక్తంగా రైల్వేలలో విస్తృత తనిఖీలు చేపడుతుంది.మరి ముఖ్యంగా విజయవాడ మీదుగా పలు రాష్ట్రాలకు వెళ్తున్న, వస్తున్న రైళ్లలో విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గడిచిన వారం రోజుల క్రితం ఒరిస్సా ప్రాంతం మీదుగా ఏపీలోకి ప్రతిరోజు వస్తున్న కోరమండల్ ఎక్స్ప్రెస్ లో తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున గంజాయి పట్టుబడింది.

గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్న నేపథ్యంలో తెలివి మీరున నిందితులు గంజాయిని చాక్లెట్ రూపంలో తయారుచేసి రవాణా చేస్తున్నారు. స్పష్టమైన సమాచారం వస్తున్న నేపథ్యంలో శుక్రవారం మరోసారి సంయుక్త ఆపరేషన్ నిర్వహించిన ఈగల్ టీం ఏలూరు నుండి విజయవాడ వరకు కోరమండల్ ఎక్స్ప్రెస్ లో ప్రతి భోగిని, ప్రతి ప్రయాణికున్ని, ప్రతి లగేజ్ ను విస్తృతంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంలో వారికి చాక్లెట్ రూపంలో తయారుచేసి రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని ముడి పదార్థం గా తయారుచేసి చాక్లెట్ రూపంలో ప్యాక్ చేసి ఎవరికి అనుమానం రాకుండా రవాణా చేస్తున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీటి వివరాలను రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ విజయవాడ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగ వడివేలు వివరించారు.

అక్రమంగా చాక్లెట్ రూపంలో రవాణా చేస్తున్న 220 గ్రాముల ఉన్న 40 చాక్లెట్లను స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు. నిత్యం రైళ్లలో తనిఖీ కొనసాగుతూ ఉంటుందని వెల్లడించారు. ఈ తనిఖీలలో ఈగల్ టీమ్ ఎస్ఐ వీరాంజనేయులు తో పాటు స్థానిక పోలీసులు, ఆర్పిఎఫ్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మడికొండలో రాష్ట్రస్థాయి నేత్ర వైద్య నిపుణుల సదస్సు

వరంగల్, జులై 11:ఎడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో మూడు రోజుల పాటు కొనసాగే 10వ రాష్ట్రస్థాయి నేత్ర వైద్య నిపుణుల సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 1000 మంది నేత్ర వైద్య నిపుణులు హాజరు కావడంతో పాటు వివిధ ఫార్మా కంపెనీలు శస్త్ర పరికరాలు కంపెనీలు పాల్గొన్నాయి. సదస్సులో భాగంగా వైద్యుల అనుభవాలను, నూతన వైద్య పద్ధతులను పంచుకున్నారు.

ముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కేశరాజు విజయ్ కుమార్ స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డాక్టర్ భరత్ కుమార్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఐత రాజ రవీంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ పరమేశ్వర రావు, నేత్ర వైద్య నిపుణులు రాజలింగం, రిషి స్వరూప్, బద్రి నారాయణ, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సెమి, ఇండియా సెమీకండక్టర్ మిషన్ సందర్శకుల నమోదు ప్రారంభం

హైదరాబాద్, జులై 11: యశోభూమి (ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్) 2025 సెప్టెంబర్ 2 నుంచి 4 తేదీల వరకు జరగనున్న సెమికాన్ ఇండియా 2025 సందర్శకుల నమోదు ప్రారంభమైందని సెమి, ఐ ఎస్ ఏం పరిశ్రమ భాగస్వాములతో కలిసి ప్రకటించాయి. "తదుపరి సెమీకండక్టర్ శక్తిగా భారత్" అనే థీమ్ ఆధారంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమం మైక్రోఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ విలువ శ్రేణిలో భారత్ పెరుగుతున్న సామర్థ్యాలను లక్ష్యాలను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ డ ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియా సెమీకండక్టర్ మిషన్ ద్వారా నిర్వహించబడుతుంది. గత ఏడాది విజయవంతమైన సెమికాన్ ఇండియా 2024 పై ఆధారపడి, ఈ సంవత్సరం కార్యక్రమం పాలసీ, పరిశ్రమ, అకాడమియా మరియు పెట్టుబడి రంగాల్లో గ్లోబల్, దేశీయ భాగస్వాములను ఒకే వేదికపై తీసుకువస్తుంది. సెమి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఎనిమిది వార్షిక సెమికాన్ ఇండియా ప్రదర్శనల్లో ఇది ఒకటి, గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ మాన్యుఫాక్చరింగ్ రంగంలోని నిపుణులను సంస్థల నేతలను ఒకచోట చేర్చే వేదికగా ఉంటుంది. భారత్‌ను తదుపరి కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరం సెమికాన్ ఇండియా 2025 మరింత విస్తరించనుంది. కార్యక్రమ ముఖ్యాంశాలు 18 దేశాల నుంచి 300కి పైగా ప్రదర్శన సంస్థలు మెటీరియల్స్, ఎక్విప్‌మెంట్, సిలికాన్, డిజైన్, సిస్టమ్స్ మొదలైన అన్ని ఎలక్ట్రానిక్స్ విలువ శ్రేణిని కవర్ చేస్తూ

3–రోజుల కాన్ఫరెన్స్ – గ్లోబల్ సి ఎస్ ఓ లు, నిపుణుల ప్రసంగాలు, 4 అంతర్జాతీయ పావిలియన్‌లు, 9 రాష్ట్ర ప్రభుత్వ పావిలియన్‌లు, ప్రత్యేక ఆకర్షణలు: వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ పావిలియన్ స్టార్టప్ పావిలియన్ సెమి ప్రెసిడెంట్ డ సి ఈ ఓ అజిత్ మనోచా మాట్లాడుతూ మా ప్రధాన సెమికాన్ ప్రదర్శనలు కార్యక్రమాల ద్వారా గ్రీన్‌ఫీల్డ్ దేశాల్లో సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ అభివృద్ధిని విజయవంతంగా చేపట్టిన ట్రాక్ రికార్డ్ కలిగి ఉంది అన్నారు.సెమి ఇండియా డ ఐ ఈ ఎస్ ఏ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ "భారతదేశం సెమీకండక్టర్ రంగంలో కీలక దశలో ఉంది. గ్లోబల్ సెమీకండక్టర్ గమనాలను ఉపయోగించుకుని భారత్‌ను ఈ రంగంలో ఒక అభివృద్ధి చెందిన కేంద్రంగా తయారు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉంది." గ్లోబల్ భాగస్వామ్యం కోసం వేదిక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ పరిశ్రమ నిర్మాణంలో భారత్ యొక్క సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. సందర్శకుల నమోదు ప్రారంభం. ఇప్పుడు నమోదు చేసుకోండి: semiconindia.org. మరిన్ని వివరాలకు: www.semiconindia.org. సెమికాన్ ఇండియా ను LinkedInమరియు × (ఒఘట్వతీ) లో అనుసరించండి.

# రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో బోనాల పండుగ

**-ఆకట్టుకున్న విద్యార్థుల అమ్మవారు, పోతు రాజుల వేషధారణ**




రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పిల్లలు తెలంగాణ సాంప్రదాయాల కనుగుణంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకున్నారు. పిల్లలు వారి వారి వేషధారణలో అమ్మవారు, పోతు రాజుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ సంతోషం వ్యక్తం చేసినారు. డైరెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప , కటాక్షములు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జోనల్ మేనేజర్ సంపత్ కుమార్, పాఠశాలల ప్రిన్సిపల్ ,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.